వస్తుగుణ ప్రకాశిక

గ్రంథకర్త : భిషగ్వర వీటూరి వాసుదేవశాస్త్రిగారు

రెండవకూర్పు-1120 క్రొత్తవిషయములు - గ్లేజుకాగితము - క్యాలికోబైండు

వెల రు 8/- పోస్టేజి రు 1/- గా 9/- ముందే పంపుడు. వీ. పి. గా పంపము

అద్దేపల్లి & కో, సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి

శతమూలికాది లేహ్యము

40 తు-రు. 18-0-0

లోహభస్మసిందూరముతో సహా, రసభస్మములతో తయారుచేయబడినది.

ఈ లేహ్యము స్త్రీపురుషాదుల సమస్త సుఖవ్యాధులవలన కలుగు బాధలను, శరీరమున బయలుదేరు పొడలు (మచ్చలు), మరియు మూత్రముతో గలసిపోయెడి ఉదక మేహము మొదలగు 20 మేహములను, 18 కుష్ఠులను, స్త్రీల ఋతుశూల, తెల్లపులను, అజీర్ణ గుల్మములను, అన్నహితవు లేక నోటియందు రుచి తగ్గుట మాన్పి అన్నహితవును కలుగజేయును. మా గురువర కల్పితమైన ఈ లేహ్యము మాకు తప్ప ఇతరులకు తెలియనేరదు. దీని విశేష గుణములు మా శేట్లాగునందు చూడవలెను ఈ లేహ్యమును జీవితాళ వదలుకొనిన రోగులు సేవించి పూర్ణారోగ్యమును పొందియున్నారు

మా బ్రాంచి ఆఫీసులు లేనిచోట్ల బ్రాంచీలు యివ్వబడును.

శ్రీ భుజంగరాజ్వైద్యశాల, ప్రొప్రయిటరు : పి. వేరయ్య, తాళ్ల రేవు. (తూర్పు గోదావరి జిల్లా)

తాజ్‌మహల్ బీడీలు

నాణ్యతకు తాజాదనానికి సాటిలేనివి

తయారుచేయించువారు:— M/s. సయద్ ఖాదర్ మదరాసు-21.

కాసబిన్

ప్రసిద్ధమైన దగ్గు మందు

ఇదిజలుబు, దగ్గు, ప్రారంభదశలోను ముదిరినను, రొమ్ము పడిశము, న్యూమోనియా, కక్కువాయిదగ్గు, పుబ్బసము తదితర శ్వాస సంబంధమైన జబ్బుల కన్నిటికి అమోఘ చికిత్స.

బెంగాల్ కెమికల్ కలకత్తా-బొంబాయి-కాన్పూర్.

ఏజంట్లు: ఎన్. దేశాయ్ గాండర్ అండ్ కో, 41, బందరువీధి, మద్రాసు.

మీ బిడ్డకు జబ్బు కారణమెమి?

మీ బిడ్డ మాంద్యముగా నుండుటకుగల మూలకారణము తప్పక తెలుసుకోండి. చికిత్సపిమ్మటకూడా బాధకరమైన వ్యాధి లక్షణములు పట్టి విడువకున్న, లేక తుగబెట్టిన, అది లివర్ వ్యాధి కారణమై యుండవచ్చును. దాన్ని సరియైన వైద్యసహాయముచే నివారింపవలయును.

ఆహారమందలిమైమ - సోమరితనాయుండుట - చిరచిర లాడుట, మలబద్ధకము లేక అతి విరేచనములు - వాంతులు - కడుపుబ్బరము లేక కాళ - వ్రణములు - బరువుతగ్గిపోవుట.

శాంతినగర్, విజయవాడ • రాజాలర్ విజయనగరము.

ఇతరవైద్యశాలలు:— బొంబాయి నాగపూరు • లక్నో • కలకత్తా తిరిచినాపల్లి • కుంభకోణము బెంగుళూరు.

జమ్మీవారి లివర్‌కూర్

లివర్‌స్టిన్ వ్యాధులకు విరోధకమగునూ సహాయపడును అన్నిమందుల షాపుల్లో దొరకును.

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్సు, 2, ప్రిడీస్ రోడ్డు, మైలాపూర్, మదరాసు.

DSTAS/1260-Telugu

డి. డి. మలాం

గుండెలకు మరకకాదు. వెంటనే శమనపరచును. చక్కిలి మనుళ్లు, తగరపులు, గజ్జి, తామర మొదలైన వాటికి ప్రత్యేకమైన చికిత్స.

సోల్ ఏజంట్లు:

మహాత్మా & కంపెనీ

జోరాసంకో, కలకత్తా 7.

డిస్ట్రిబ్యూటర్లు: రాజా మెడికల్ స్టోర్సు, విజయనగరం సిటీ.

D.D. CHEMICAL WORKS D.DIMALAM

REGD. No. C.D.L.511.

కథాసామ్రాజ్యం

సౌగమంచు

మూలం: శ్రీవినుత్ రజన్ దాస్ బక్షీ

అనువాదం శ్రీ ఎన్. వసంతకుమార్

సాయంత్రం బడినుంచి రాగానే అల్లరి చేస్తూ అసాధ్యమయిన కోరికల్ని తీర్చమని తల్లిని వేధించటం రాధా దినచర్యల్లో ఒకటి. ఇంట్లో చపాతీలు చేసినరోజున తినకి అన్నం కావాలి అని మారాం చేస్తాడు. పోనీకదా అని ఆ మర్నాడు అన్నం వండితే రొట్టెలే కావాలంటాడు. వారానికో రోజయినా తన కోరికలు నెరవేరక పోయినప్పటికీ ఆ లేరని కోరికలు ప్రతిరోజూ కోరుతూనే అల్లరి చేసేవాడు.

ఆ రోజు మరీ ఆగం చేయటం ప్రారంభించేసరికి, ఇహ తనేమీ చేయలేక తల్లి, రాధని పిలిచింది. ఎందుకంటే ఆ ఇంట్లో ఎవరిమాట యినా రాము వింటాడంటే ఆ రాధామాటే వింటాడు. రాధ వయస్సులో రాముకన్న రెండేళ్లు చిన్నయినప్పటికీ ఆ ఇంట్లో అందరూ, చివరికి 'రామూకూడా తనకన్న రాధే పెద్దదనుకునే వాళ్లు. అప్పుడే బడినుంచి వచ్చిన రాధ తల్లి పిలుపునిని పుస్తకాలు గూట్లో పడేసి వంటింట్లోకి వచ్చింది. "తొందరగా అన్నం తిను రామూ, ఇవాళ మనం మంచి ఆట ఆడుకుందాం"అని ఉత్సాహంతో అంది. అప్పటి దాకా అల్లరిచేస్తూ బుట్టలోని బంగాళా దుంపలతో, గోలీకాయల ఆట ఆడే రాము ఆ మాటలతో మంత్రముగ్ధుడివలె బంగాళా దుంపలు బుట్టలో పడేసి "ఏం ఆట రాధా" అన్నాడు ఎక్కడలేని సంతోషం తోనూ. "ముందు తొందరగా భోంచేసి రా. తర్వాత చెబుతాను" అన్నది రాధ. కాసేపు ఆలోచించిన తర్వాత "నేనిప్పుడు అన్నం తినను ఆడుకుందాం పద" అని బయల్దేర బోయాడు రాము.

"నువ్వు ముందు తిను. తర్వాత ఆడుకుందాం. లేకపోతే ఆట మధ్యలో ఆకలివేసి అన్నానికి వస్తావు. దాంతో ఆట కాస్తా పాడయిపోతుంది" అన్నది రాధ తనకి రాము సంగతి బాగా తెలిసినట్లు. ఈసలహా రాముకి నచ్చింది. సరేనని అన్నానికి కూర్చున్నాడు. కాసేపు తిన్న తర్వాత "రాధా ఏం ఆట ఆడుదాం? నాతో చెప్పవా" అని బ్రతిమాలుతూ అడిగాడు. "రేపన్ ఆట" అంది రాధ. రాముకి ఏమీ అర్థం కాలేదు. చాలాసేపు ఆలోచించాడు. కాని ప్రయోజనం లేకపోయింది. చివరికి 'అంటే ఏమిటి రాధా' అని అడిగాడు తన ఓటమిని అంగీకరిస్తూ. రాధ తనే తెలివగలది అనుకుంది రాముకన్న. "ఈ మాత్రం తెలియదూ. సరే చెబుతాను విను. నీకు రేపన్ దుకాణం ఉందన్నమాట. నేనూ, పాపాయి బియ్యానికి వస్తాం నీకొట్టుకి. నువ్వు పుస్తకంలో మా కార్డు చూసి రాసుకుంటావ. తర్వాత బియ్యం కొలుస్తావు. ఈ ఆట బావుంటుందికదూ" అని అడిగింది రాధ. అప్పటిదాకా కుతూహలంతో అన్నం తినకుండా వింటున్న రామూ అవునన్నట్లుగా తల ఊపి మళ్ళీ తినటం ప్రారంభించాడు. తింటున్నాడన్న మాటే కాని అతని మనసులో రాధ చెప్పిన ఆటను గురించిన ఆలోచనలే చెలరేగుతున్నై. ఇంతలో ఏదో అనుమానం కల్గింది. తింటున్న వాడల్లా ఆగి "అయితే నేనొక్కణ్ణేకదా కొట్లో ఉండేది మరి కొద్దు రాయటం, మీతో మాట్లాడటం, బియ్యం కొలవటం ఇవన్నీనే ఒక్కడ్నీ చేయగలనా? మామూలు షాపుల్లో అయితే ఇద్దరు ముగ్గురు గుమాస్తాలు ఉంటారుగా" అన్నాడు రాము. రాము కి ప్పిం ది నిజమే ననుకొంది రాధ. అయితే ఈ సమస్య ఎలాగా పరిష్కరించటం అని ఆలోచించటం మొదలు పెట్టింది. రాము కూడా ఊరికే కూర్చోక ఏదైనా ఉపాయం దొరుకుతుందేమోనని ఆలోచనలో పడ్డాడు. ఎందుకంటే అటువంటి చక్కటి ఆట ఆడకుండా మానడం అతనికి ఇష్టంలేదు. "అయితే ఒక పని చెద్దాం రాము. ముందు బేబీ నాతో పాటువస్తుంది. తర్వాత నువ్వు రాయటం అయితే బేబీ బియ్యం కొలుస్తుంది." అంది రాధ చివరికి దొరికిన ఉపాయం ఇంతేనంటూ. భోజనం అయిపోగానే రాము కావలసిన వస్తు సంభార సంగ్రహణార్థం బయలు దేరాడు. రాధ బేబీని పిలవటం కోసం వెళ్ళింది రెండు సంచులు, రెండు మందపు కాగితపు ముక్కలు తీసుకుని వాళ్ళిద్దరూ వచ్చారు. రాము గోడకానుకొని కూర్చుని గంభీరంగా "ఆ రేషను కొద్దు ఇటివ్వండి. మీకేం కావాలో చెప్పండి" అన్నాడు నిజంగానే తనొక షాపు యజమాని అనుకుంటూ. ఆ కూర్చోటం, ఆ మాట్లాడటం చూసి నవ్వు ఆపుకోలేక పోయింది రాధ. దాంతో రాముకి కోపం వచ్చింది. "నీకు ప్రతిదానికి నవ్వు వస్తుంది. ఇలా నవ్వేట్లయితే నేనసలు ఈ ఆట ఆడను." అన్నాడు కోపంగా లేనబోతూ. నిజంగానే వెళ్ళిపోతాడేమో అని భయ పడింది. "నేనింక నవ్వను లేరామూ. నువ్వు వెళ్ళిపోకా" అని బ్రతిమాలింది. దాంతో రాముకోపం శాంతించిందిరాధ. దగ్గిరున్న కాగితంముక్క తీసుకుని "సరే మీ కంకావాలో చెప్పండి" అన్నాడు ఆటలో లీనమై పోతూ. "మాకు బియ్యం, గోధుమలు ఇప్పించండి బాబూ" అంది రాధ. ఆ ఆడుకటంలో ఎంతో వినయ విధేయతలు గోచరించినై. "ఏమిలేదు. గోధుమలు కావాలంటే మైదా పిండి కూడా తీసుకోవాలి. లేకపోతే గోధుమలు ఇవ్వరు. అలా చెయ్యమని మాకు ప్రభుత్వం వద్ద నుంచి ఉత్తరవులు వచ్చినై. అందుకు వ్యతిరేకంగా మేమేం చెయ్యలేం" నిష్కర్షగా చెప్పాడు. కాసేపు ఆలోచించి నమోదట "సరే లేబాబూ ఏంచేస్తాం. అలాగే ఇవ్వండి" అంది రాధ. బేబీ కొద్ది రాయటం అవగానే "బేబీ, నువ్వొచ్చి బియ్యం కొలు" అని ఆజ్ఞాపించాడు రాము. బేబీ బియ్యంకొలవటానికి వెళ్ళే టప్పుడు "పదిశేర్లు బియ్యం, అయిదు శేర్లు గోధుమలు రెండు పౌనులు మైదా ఇవ్వు"అని మళ్ళీ కేకవేశాడు. బేబీ కూడా జాగ్రత్తగానే అలాగే కొలిచింది. "రాధా బేబీ చిన్నదయినా మనం చెప్పినట్లుగా జాగ్రత్తగానే చేస్తాందికాదూ." అని అడిగాడు రాము బేబీచేసే పని తనకి పూర్తి సంతృప్తికరంగా ఉన్నట్లు. అలే ఆట రెండు మూడు సార్లు ఆడారు సంతోషంతో. "ఇహ చాలు రాము మళ్ళీ రేపు ఆడుకుందాం" అంది రాధ. దాంతో ఆట ఆగిపోయింది.

మర్నాడు ఉదయం వాకిట్లో చాప వేసుకుని కూర్చున్నాడు రాము చదువుకోటానికి. ఎదురుకుండా పెట్టుకుని పుస్తకం చూస్తున్నాడేకాని అతని మనసంతా వేరే ఆలోచనలతో నిండి పోయింది. అసలు తను ఏం చూస్తున్నాడో కూడా అర్థం కాని పరిస్థితుల్లో ఏదో ఆలోచిస్తున్నాడు. గడిచిన రాత్రి తన తండ్రి, పెద్ద అన్నయ్య మాట్లాడుకోవటం విన్న తర్వాత రాము ఓకొత్త ఆట కని పెట్టాడు. ఈ ఆటసంగతి ఇంతవరకూ రాధకి చెప్పటానికి వీలులేక పోయింది. ఎందువలనంటే రాత్రి రాధ పెందరాళే నిద్ర పోయింది. పోనీ పొద్దున్నే చెబుతామా అనుకుంటే తను నిద్రలేచేసరికి రాధ చదువుకోటానికి వాళ్ళ స్నేహితురాలింటికి వెళ్లింది. రాధ ఎప్పుడు వస్తుందా, తన కొత్త ఆటసంగతి ఎప్పుడు చెబుదామా అని రాధ రాకకోసం ఎదురుచూస్తున్నాడు. ఇంతలోనే రాధ వచ్చింది. వస్తూ రావటంతోనే "రాము నిన్నటి ఆట ఆడుకుందామా" అని అడిగింది. "నిన్నటి ఆట వద్దు రాధా. నేను ఒక కొత్తఆట కని పెట్టాను. బేబీని పిలు, ఆడుకుందాం" అన్నాడు రాము పుస్తకాలన్నీ మూసి సంచిలో పెడుతూ. తన మాట కాదన్నాడే అని విసుగ్గా "ఏం ఆట అది" అని అడిగింది. "నువ్వు బేబీ కలిసి ఒక గుంపుగా కేకవేసుకుంటూ బయల్దేరుతారు. నేను పోలీసులాగా మిమ్మల్ని కొలుస్తాను. దాంతో మీరు చచ్చిపోయి పడిపోతారు. ఏం! ఈ ఆట బాగుందా" తను కనిపెట్టిన కొత్త ఆటను చెప్పాడుగాని అయితే తన మాటలు విన్న తర్వాత రాధ మొహంలో ఏమీ ఉత్సాహం కనపడక పోయేసరికి కృంగిపోయాడు. "ఏం నచ్చలేదా" అన్నాడు. "సరేలేగాని ఎక్కడైనా ఆడవాళ్ళని కొలుస్తారా ఏమిటి? అని అడిగింది రాధ. అసలు ఆ ఆట ఆడటం రాధకి ఏమీ ఇష్టంలేదు. నామాట నమ్మకపోతే పెద్ద అన్నయ్యని అడుగు. నిన్న పోలీసులు ఎక్కడో ఆడవాళ్ళమీద కొల్చారట. అందులో నలుగురు చనిపోయారుకూడానూ." అన్నాడు తనుచెప్పింది నిజమే నన్నట్లుగా. అప్పటికీ రాధకి నమ్మకం కలగలేదు. అయినా పెద్దన్నయ్య చెప్పినమాటలు నమ్మకుండా ఉండటము ఎలా? చివరికి ఆడటానికి నిశ్చయించుకుంది. "నువ్వు ఆటకి కావలసిన సామానంతా సిద్ధంచెయ్. నేను బేబీని పిలుచుకువస్తాను." అని చెప్పి ఇంట్లోకి వెళ్ళింది. తిరిగి రాధ బేబీతో వచ్చేసరికి నెత్తికి ఒక తుండుగుడ్డ చుట్టుకున్నాడు రాము. చొక్కా లాగూలోపలికి వేశాడు. బుజాన గొడుగు, వైఫుల్ మాదిరిగా పట్టుకున్నాడు. "అయితే మేం ఏమని అరుస్తూ బయల్దేరాలి రాము." "వందేమాతరం, జైహింద్?" అని అరుస్తూ బయల్దేరచ్చా?" అని అడిగింది రాధ. "అలాంటివి ఈ రోజులలో అనకు. ఇంక్విలాబ్ జిందాబాద్ అనండి. నేనుకూడా చాలా సార్లు అరిచాను మీటింగులలోను, ఊరేగింపులోను! అన్నాడు రాము. ఆ మాటలువిని రాధ భయపడింది. ఆ ఊరేగింపులుకి నువ్వు కూడా వెళతావా రాము?" భయపడుతూనే అడిగింది. తను ఊరేగింపులలోకి వెళతానని సంగతి రాధకు చెప్పటం ఇష్టంలేక నిజాన్ని దాస్తూ" కాదురాధ ఊరేగింపు మనింటిదగ్గర నుంచి చాలాసార్లు వెళ్ళింది. అప్పుడు విన్నాను" అన్నాడు. రాధమనసు కొస్త కుదుటబడింది. రాము చాలా భయస్తుడని ఆమె అభిప్రాయం. అటువంటి రాము ఊరేగింపులకి ధైర్యంచేసి ఎలా వెళ్ళగలడు? "బేబీ, నేను "ఇంక్విలాబ్" అనగానే నువ్వు "జిందాబాద్" అనాలి. తెలిసిందా నువ్వు నా వెనకనే నడుస్తుండాలి." అని చెప్పింది. బేబీ అలాగేనని తలఊపింది. ఆట ఆరంభమయింది. ముందు నడుస్తూ, రాధ "ఇంక్విలాబ్" అని అరిచింది. ఎక్కడ లేని సంతోషంతోనూ, 'జిందాబాద్' అంది బేబీ. రాధ మళ్ళీ అంది 'ఇంక్విలాబ్' అని. బేబీకూడా గట్టిగా అరిచింది. 'జిందాబాద్'అని. కొన్ని దూరంలో బుజాన గొడుగుతో నుంచుని ఉన్న రాము 'బాంగ్' అని గట్టిగా అరిచాడు. అయితే రాము ఏమన్నాడో అర్థంకానిరాధ అలాగే నుండుకు నడకసాగిస్తోంది కేలిలేస్తూ. రాము ఇంకా గట్టిగా అరిచాడు 'బాంగ్' 'బాంగ్' అని. అప్పటికి రాధ ఆగకపోవటం చూసి రాము విసుగుతో "ఇంకా మీరుసడుస్తారెందుకు? మిమ్మల్ని నేను తుపాకితో కాల్చానుగా" అన్నాడు గొడుగు చూపిస్తూ, రాధకి ఇప్పుడు అర్థమయింది కథంతా ఇంటవే ముందు బేబీని పడుకోబెట్టి తర్వాత తనుకూడా పడిపోయింది. వాళ్లిద్దరూ చచ్చినట్లు పడిపోవటం చూసిన రాము ఉప్పొంగి పోయాడు ఆనందంతో.

"ఎంతో ఇవ్వడంలా? అన్నాడు. అలా కొనాయగయిరు సార్లు అడాడు. "ఇకన్నా నాకిక పోదాం బడికి టయమయింది. మళ్ళీ సాయంత్రం బడినుంచిరాగానే ఆడుకుందాం" అని రాధ అనటంతో అందరూ ఇంట్లోకి వెళ్ళిపోయారు.

ఆరోజు రాధ పెందరాళే ఇంటికివచ్చింది స్కూల్లోపడ్డమ్మ జరిగినకారణంగా. స్కూలు లేని ఇంటోపం, రాము ఇంటికి ఇంకొరాలే దన్న కారణంగా ఆమెకి కలగలేదు. అయితే రాముస్కూలుకూడా మూతపడిపోతారా లేదా అని అనుమానం కలిగింది. ఒక వేళ బడి ఉంటే ఆరోజు సాయంత్రంతనకా తను ఒక్కతే ఎలా ఉండగలదు? వాకిట్లో రాము కోసం చాలాసేపు ఎదురు చూసింది. రాము అప్పటిదాకా రాకపోవడంతో రాము స్కూలులో చదివే పిల్లలందరి మీదా రాధకి కోపం కల్గింది. రాము మాదిరిగానే వాళ్లందరూ కూడా వట్టి పిరికివాళ్ళనుకొంది. లేకపోతే ఆడపిల్లలు తామే సమ్మెచేస్తే మగవాళ్లు చేయకపోవడం మేమిటి? రాము బళ్ళో సమ్మెచేయకపోవటం వలనే రాము రాలేదని ఆమె అభిప్రాయం. ఎంతసేపు ఓపికతో చూసినా రాము రాకపోవటంతో విసుగెత్తి తనగదిలోకి పోయి తనబొమ్మలతోనే ఆడుకుంటూ కూర్చుంది. పేరే ఏమిచేసేదిలేక తన కూతుర్ని రాముకొడుకుకి ఇచ్చి పెళ్లిచేసి ఎన్నాళ్ళయింది? ఇవాళ రాము కూతుర్ని నాకొడుక్కి ఇచ్చి పెళ్లిచేస్తాను" అని ఇది వరకు తాను ఆడిన బొమ్మలపెళ్లి ఆట ను గూర్చి ఆలోచిస్తూనే ఆప్రక్కన ఉన్న చాపమీదపడుకుని కన్నుమూసింది, మగతగా. రాధ నిద్రలేచేసరికి చాలా పొద్దుపోయింది అప్పుడేచీకటి పడబోతూఉంది. రాము సంగతి, సర్దుకొచ్చేసరికి గబగబా పరుగెత్తుకుంటూ వెళ్లింది సావిట్లోకి. ఇంకా ఇంట్లో దీపం పెట్టలేదు ఏమిటా అనుకుంది ఓకమూల తల్లి పడుకుని ఉంది. ప్రక్కన పెద్ద అక్కయ్య కూర్చుని ఉంది. అక్కని రాము సంగతి అడుగుచామనుకుంది కాని తల్లి ముఖంచూసేసరికి ఎందుకో భయం వేసింది. ఒక్కసారి గట్టిగా ఏడుద్దామా అనిపించింది రాధకి రాము రాకపోవటం వలన వాకిట్లోకి పోయి నుంచుంది. చాలామంది బడిపిల్లలు వస్తున్నారు, పోతున్నారు కాని వాళ్ళలో ఎక్కడా రాము జాడలేదు. రోజూ తనూ, రాము కలుసుకునే సందుదగ్గరకువచ్చి నుంచుంది రాముకోసం ఎదురుచూస్తూ. ఆప్రక్కనున్న కొట్టువాడు "ఒక్కదెబ్బకి అబ్బాయి కొనుక్కుంటాడులే" అని అడుగుతే వద్దు తాకేపూ అని ఆప్రయత్నం విరమించుకొంది. కాసేపు ఆలాగే చూసి, చూసి ఇంటికి బయలుదేరింది, నిరుత్సాహంతో. దారిలో ఏదో సంతి జ్ఞాపకం రావడంతో రాధ ఒళ్ళంతా ఒక్క సారి భయంతో కలవించింది. ఆ ఊళ్ళో పిల్లల్ని ఎత్తుకుపోయేవాళ్ళు వచ్చారని తను వింది. ఈ పిల్లల్ని ఎత్తుకుపోయేవాళ్ళంతా ఒక సారుకు శిష్యులని, ఏవో పూజలుచేసి, తర్వాత ఈ పిల్లల్ని దేవుడికి బలిఇస్తారని కూడా తను వింది. ఈమాటలు తలచుకునే సరికి ఆమె ఒంట్లోని నెత్తురంతా భయంతో కరకుగట్టుకుపోయింది. అలాగే భయంతోనే వాకిట్లో మరికొంతసేపు ఎదురుచూసింది కాని ఎప్పటికీ రాకపోవటంతో తన గదికి పోయి నిద్రపోయింది. ఆరాత్రి రాధ భోజనం కూడా మానేసింది.

ఉదయం రాధ నిద్రలేచేసరికి సావిట్లో ఏవో మాటలు ఏడ్పులు వినిపించినై. రాధకి కూడా భయమేసింది. దుఃఖంతో ఆమె గొంతుక మూగపోయింది. తనుకూడా సావిట్లోకి పోయింది. ఇంతలోనే వాకిట్లోకి ఎవరో రావటం చూసింది. చాలామంది పిల్లలు తమ గేటుదగ్గరికి రావటంతోనే రాధ కూడా పరుగెత్తింది వాకిట్లోకి. గేటుదగ్గిరకి వెళ్ళేటప్పటికి ఒక్కసారిగా అదిరిపడింది రాధ.

రాము మృతశరీరాన్ని చూచి చలించింది. తల్లి దుఃఖవలన కలిగిన బాధతో స్పృహలేకుండా పడిఉంది. చుట్టూఉన్న వాళ్ళందరూ కూడా సానుభూతి చూపిస్తూ ఏమేమిటో మాట్లాడుతున్నారు.

నిన్న ఊళ్ళో జరిగిన సమ్మెలు, ఊరేగింపుల ఫలితంగా పోలీసులు జరిపిన చర్యలవలన రాము చనిపోయాడని వాళ్ళ మాటల్ని బట్టి రాధ గ్రహించింది.

ఒక్కసారిగా నిన్న తనూ, రాము ఆడిన ఆట విషయం జ్ఞప్తికివచ్చింది. అప్పుడు రాము తను చాలాసార్లు మీటింగులకి, ఊరేగింపులకి వెళ్ళాడని చెప్తే అతను పిరికివాడని తను రాము మాటల్ని నమ్మలేదు. కాని ఇప్పుడు ఆసంగతులన్నీ యథార్థమేననిపిస్తోంది.

రాధ కళ్ళముందర కప్పబడిన పొగమంచు పొరలు క్రమేపీ విడిపోతున్నట్లనిపించింది.

కోరాపుట్టిజిల్లా ఒరిస్సాలో చేరరాదు!

భారత చరిత్రలో మొదటిసారి 1903 వ సంవత్సరమున ఒరియాభాష మాట్లాడే ప్రాంతములన్నియు ఒకటిగాచేర్చి ఒరిస్సా అను పేరున బెంగాల్ రాష్ట్రమందొక భాగముగా కూర్చవలశిందని కోందరు ఒరియా పెద్దలు ఆందోళన ప్రారంభించిరి. అందుపైని భారతి ప్రభుత్వము, ప్రస్తుతపు కోరాపుట్టి జిల్లాయను, నాటి విశాఖజిల్లా ఏజన్సీప్రాంతమును, ఒరిస్సాలో చేర్చు విషయమున, తమ యభిప్రాయ మేమని చెన్నపట్నం సర్కారు నడిగెను. అందుకా దొరతనం సమ్మతించనందున నాటి ఒరియా పెద్దల మొదటి ప్రయత్నము నిష్ఫలమైనది. 1912 లో బీహారు ఒరిస్సా రాష్ట్రం ఏర్పడినప్పుడు ఒరియాలు తిరిగి విశాఖజిల్లా ఏజన్సీ భాగముపై (కోరాపుట్టిజిల్లా) కన్ను వేశారి. కాని నాడుకూడ భారతి ప్రభుత్వము, చెన్నపట్నంసర్కారు, అట్లా వీలుపడదన్నారు. కాని ఒరియాలంతతో ఊరుకొనలేదు. ఎట్లో 1920 సంవత్సరమున భారత శాసనసభలో ఇదేవిషయము చర్చకు తేబడెను. అప్పుడు హోంమెంబరు విన్‌సెంటు దొరగారున్ను, సర్ బి. యన్. శర్మగారున్ను విశాఖజిల్లా ఏజన్సీప్రాంతములను (కోరాపుట్టిజిల్లా) ఒరియా మాట్లాడే భూభాగముతో ముడిపెట్టరాదని గట్టిగా వాదించి మందలించిరి. ఐనను లాభము లేదాయెను. తిరిగి 1922 లో ఏదో ఒత్తిడికి లోనై కేంద్రప్రభుత్వము చెన్నపట్నం సర్కారుకు యీ విశాఖజిల్లా ఏజన్సీభాగమును ఒరిస్సాలో చేర్చుటనుగూర్చి వ్రాయుట జరిగెను. వెంటనే మెడ్రాసు గవర్నమెంటువారు ఇందుకు లోగడలేనే అసమ్మతి వెల్లడిస్తూ, అందుకు తోడుగా అప్పటి జయపురం మహారాజావారి అసమ్మతికూడ, జతపరుస్తూ యీ కోరాపుట్టి జిల్లాను ఒరిస్సాలో ఎంతమాత్రం చేర్చ వీలుపడదని ఎన్నెన్నో కారణాలు చూపుచు గట్టిగావ్రాశారి. ఆ తరువాత 1924 లో వచ్చిన ఫిల్లిప్‌డఫ్ కమిటీవారు కూడ యీ కోరాపుట్టి జిల్లాను ఒరిస్సాలో చేర్చవచ్చునని ఎక్కడా వ్రాయలేదు. 1927 లో భారత శాసనసభయందే చర్చకు రాగా యీ జిల్లా ప్రాంతమును ఒరిస్సాలో చేర్చుటకు అధిక సంఖ్యాకు లాప్యకొనరైరి. మరొకసారి 1928 లో మెడ్రాస్ గవర్నమెంటువారు ఇదే సందర్భమున తమ అసంగీకారమును భారత ప్రభుత్వమునకు తెలియజేయవలసివచ్చెను. ఇండియన్ స్టాచ్యూటరీ కమిటీవారు 1930 లో యీ కోరాపుట్టి జిల్లా ప్రాంతములే ఒరిస్సాలో చేర్చ వీలుపడదన్నారు. 1931 నాటి ఆట్లీ కమిటీవారు కూడ అందరివలెనే యీ విషయమున విముఖతచూపేరు. ఐతే 1932 లో ఓడవల్ కమిటీ మాత్రం విశాఖజిల్లా ఏజన్సీ ప్రాంతమును యీ కోరాపుట్టి జిల్లాను ఒరిస్సాలో చేర్చవచ్చునని శిఫారసుచేసిరి. భారతచరిత్రలో ఇట్లా అనడానికి ఇదే మొదటిసారి. ఐనను ఇందొక వంసపారుండు. ఈ రిపోర్టులో గుణపురం, సూడెం తాలూకాలు ఒరిస్సాలో చేర్చ వీలుపడదని వ్రాయబడి ఉంది. ఒరియాలుఊరుకుంటారా? ఇంకేమంది. ఇలా అనడమే తడవుగా పర్లాకిమిడి మహారాజావారు ఇంగ్లాండుపోయి శాండుకేబిల్ సభలో సార్వభౌమ ప్రభుత్వమును, ఒరిస్సాను ప్రత్యేక రాష్ట్రంగా విడదీయమని ప్రార్థించారు. ఆవెనుకనే 1936 లో ఆంగ్ల ప్రభుత్వమువారి, స్వేతపత్రం తెలుపబడెను. అందు ఒరిస్సా రాష్ట్ర నిర్మాణము కూడా వ్యక్తపరుపబడెను. ఆశ్వేత పత్రమున యీ కోరాపుట్టి జిల్లాభాగం విడిచిపెట్టబడి యున్నది. కాని పర్లాకిమిడి మహారాజావారి ప్రయత్నములకు తిరువాతి తిరువాత ఎట్లెట్లో బ్రిటిష్ సర్కారు చిక్కిపోయి, యీ కోరాపుట్టి జిల్లా భాగంకూడ దరిమిలాను ఒరిస్సాలో చేర్చి వేయబడెను. ఎన్ని అభ్యంతరాలున్నా చివరకి పని ఎలా జరిగిందో చూశారా? చివరకిభాగం కలవడానికి పర్లాకిమిడి మహారాజావారి ప్రయత్నములే కారణము.

ఇంతా దుంపలు దంపించుకొని చేసిందల్లా ఆటే యోచిస్తే ఇందరికి ప్రయోజనం లేకుండా పోయింది. యీ జిల్లాలో కొండజాతులధికసంఖ్యాకులు. జనసంఖ్య 12 లక్షలు. ఇందుమూడువంతులు కొండజాతులు. మిగిలిన ఒక్కవంతు ఒరియాలు, తెలుగులు, ఇతరులు. ఈ కొండజాతులలో ఒరియాకొండజాతులు, తెలుగు కొండజాతులుకూడ గలవు. వారివారి లెక్కలు సరిగా ఇప్పటిస్థితిలో దొరకవు. 1936 లో ఒరిస్సా అవతరించినది మొదలు లోలోనగల తమ ప్రభుత్వపు మద్దతులో ఒరియాలు, ఒరియా మాట్లాడే కొండజాతులందరు తమవారేయని వాదించుచు, తెలుగుమాట్లాడే కొండ జాతుల రంగు మార్పిడికికూడ, భగీరథ ప్రయత్నములు చేయుచున్నారు, ఇదెన్నడూ సాగనివ్వము.



పైపేర్కొనబడిన వ్యాధి యున్న సందర్భములో మంచియున్నూ, యెంత సేపూ వుప్పు సేవించి యున్నప్పుడు ఏ పదార్థములోయున్నూ గ్యారంటిగా బాగుచేయబడును.

పి. సుబ్రహ్మణ్యం,
పరిణామశూలకు స్పెషలిస్టు
177 గోవిందప్పనాయుడు వీధి మద్రాసు 1

కాశ్మీర్

అన్నదగ్గులకు అమోఘమైనది

గిరిజా & కో, రాజమండ్రి

కుష్ఠ * బొల్లి

వగైరా చేమచుచ్చులు, సెగ, సవాయివ్యాధులకు, గ్యారంటి చికిత్స క్యాటలాగుకుచీటి పంపి. వి. రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) "భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ గోదావరి.

SPLENDID SELECTION

MADE IN FAMOUS SWISS FACTORIES EACH GTD FIVE YEARS



Postage extra. Free on order for two

H. DAVID & CO.

POST BOX NO 11-424 CALCUTTA

జ్ఞాపకముంచుకోండి "సి. జి. సి" (రిజిస్టర్డు) బ్రాండ్

బంగారు పూతపూసిన గుండీలు, ఆభరణములు

5 సంవత్సరముల అవధికు పూచీ



"సి జి సి" బ్రాండ్ గుండీలు, ఆభరణములు నిజమైన బంగారుయొక్క గట్టి రేకుతో కప్ప